## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.21.01.2019.**

## అత్యంత ఖరీదైన ఈడియం కలిగి వున్న బాక్స్ అని చెప్పి విక్రయించడానికి ప్రయత్నిస్తున్న 13 మంది నిందితును అదుపులోకి తీసుకున్న టాస్క్‌ఫోర్సు పోలీసులు

***వారి వద్దనుండి ఈడియం కలిగి వున్నది అని చెప్పబడుతున్న బాక్స్, రెండు కార్లు, సెల్‌ఫోన్‌లు-15 మరియు రూ.30,050 నగదు స్వాధీనం***

విజయవాడ నగరంలోని పరిసర ప్రాంతాలలో జరుగుతున్న వివిద తరహా నేరాలపై విజయవాడ పోలీస్ కమీషనర్ శ్రీ ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారు ప్రత్యేక దృష్టిపెట్టి వాటిని అరికట్టుటకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ నేపథ్యంలో కమీషర్ టాస్క్‌ఫోర్సు వారికి రాబడిన పక్కా సమాచారము మేరకు టాస్క్ ఫోర్సు ఏ.సి.పి శ్రీ జి.రాజీవ్ కుమార్ గారి ఆధ్వర్యంలో వారిసిబ్బందితో కలసి ది.21.01.2019న విజయవాడ, కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలోని పద్మావతీ ఘాట్ సమీపంలో కొంత మంది వ్యక్తులు రెండు కార్లలో వచ్చి పక్కనే పార్క్ చేసి నిలబడి దీర్ఘంగా చర్చలు జరుపుచుండగా 11 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్దనుండి **ఈడియం కలిగి ఉన్నది అని చెప్పబడుతున్న *బాక్సు, రెండు కార్లు, సెల్‌ఫోన్‌లు-27 మరియు రూ.30,050 నగదు స్వాధీనం చేసుకోవడం జరిగింది.***

వివరాలలోకి వెళ్ళితే...గుంటూరు జిల్లా, నగరం మండలం, రేపల్లెకు చెందిన కొత్తా కిషోర్ కుమార్(63) అను అతను సుమారు రెండు నెలల క్రిందట **ఈడియం** పవర్ కలిగినటువంటి పెద్ద బాక్స్‌ను చిత్తూరు జిల్లా, పుత్తూరుకు చెందిన శివా అను అతని వద్దనుండి లక్ష రూపాయిలు అడ్వాన్స్‌గా ఇచ్చి కొనుగోలు చేసినాడు. ఈ **ఈడియం** పవర్ కలిగిన పరికరాలు ఇంటర్నేషనల్ మార్కెట్‌లో దీని విలువ కోట్లలో ఉంటుందని ఇతని అమ్మిన వ్యక్తి అయిన శివ చెప్పగా, కిషోర్ కుమార్‌కు బాగా పరచయం ఉన్నటువంటి విజయవాడకు చెందిన దివ్యకోలు వెంకటరావుకు చెప్పడం జరిగింది. అంతట కిషోర్ కుమార్(63), వెంకటరావు(48), తళ్ళూరి పురిషోత్తమ రావు(40), అన్నె రామకృష్ణ(46), వూదా కిరణ్ కుమార్(42), మల్లిఖార్జున శ్రీనివాసరావు(46), జాలాది డేవిడ్(24), బొల్లా శ్రీనివాసరావు(50), బొంతు కిరణ్ కుమార్(24), బొల్లేపల్లి సీతారామ్ ప్రసాద్(48), లింగాల రమేష్(50), నక్కా వరప్రసాద్ రావు(49) అనువారు ఈ యొక్క **ఈడియం పవర్ కల్గిన బాక్స్‌ను** తీసుకుని రావడానికి చిత్తూరు జిల్లా, పుత్తూరు వెళ్ళి నారు. అక్కడ శివ అను అతను ఈ యొక్క పరికరాలను దర్మాకోల్ షీటును బాక్సుగా చేయించి అందులో ఈ పరికరాలను ప్యాక్ చేసి దాని చుట్టూ మూడు దశలుగా గాజు గ్లాసుతో ప్యాక్ చేసి ఒక బాక్సువలె తయారు చేయించి దానిపై తగరం టేపు సహాయంతో ప్యాక్ చేయడం జరిగింది. ఆ బాక్సును ఈ 12 మంది రెండు కారులలో విజయవాడకు ది.21.1.19న తీసుకుని వచ్చి కృష్ణలంక పద్మావతీ ఘాట్ ప్రక్కన కారును పార్క్ చేసి వీరు ఏడుగురు అక్కడ నిలబడి ఈ పరికరాలను పరిక్షించడానికి హైదరాబాద్‌కు చెందిన గుమ్మిడిల్లి వెంకటేశ్వర రావు(35) పద్మావతీ ఘాట్ వద్దకు వచ్చి వీరందరూ కలసి దీని గురించి చర్చించుకొనుచుండగా అంతట టాస్క్‌ఫోర్సు ఏ.సి.పి గారికి ముందుగా రాబడిన సమాచారం మేరకు వారి సిబ్బందితో కలసి వలపన్ని చాకచక్యంగా నిందితులను అదుపులోకి తీసుకోవడం జరిగింది.

**(మిగతాది తరువాత పేజీలో...)**

ఈ 13 మంది వ్యక్తులు సుమారు రెండు నెలల క్రితం నుండి ఈ యొక్క **ఈడియం పవర్ కల్గిన** పరికరాలను అమ్మి అక్రమ మార్గంలో కోట్ల రూపాయిలను గడించాలని ప్రయత్నిస్తుండగా కమీషనర్ టాస్క్‌ఫోర్సువారు అదుపులోకి తీసుకొవడం జరిగింది.

అంతటా ప్యాక్ చేసినటువంటి బాక్స్‌ను టాస్క్‌ఫోర్సు ఏసిపి శ్రీ రాజీవ్ కుమార్ గారి ఆద్వర్యంలో బాంబ్ స్క్వాడ్ సిబ్బందితో పరిక్షించి బాక్సును ఓపెన్ చేయగా దానిలో రాగి బింది, రెండు బ్యాటరీలు, రెండు మ్యాగ్నెటిక్ బాక్సులు, రెండు రాగి వైర్లు ఉన్నాయి. ఈ యొక్క పరికరాలు అత్యంత విలువైనవని ప్రజలను నమ్మించి వీటిని విక్రయించుడానికి ప్రయత్నించినారు. ఈ యొక్క పరికరాలకు రేడియేషన్ ఎక్కువ మొత్తంలో ఉంటుందని, ఈ యొక్క బాక్సును మామూలుగా ఓపెన్ చేస్తె చుట్టుప్రక్కల ఉన్న వారి ప్రాణాలకు హాని కల్గుతుందని ఈ రేడియేషన్‌ను అపగల్గె దుస్తులను మాత్రమే ధరించి దీనిని ఓపెన్ చేయాలని చెప్పి ఆ పరికరాలను ప్యాక్ చేసినటువంటి బాక్సులోనే ఉంచి కొనుగోలు దారులను నమ్మించి విక్రయించాలని ప్రయత్నించినారు. ఈ యొక్క మోసంలో ముఖ్య పాత్రదారులైన చిత్తూరు జిల్లాకు చెందిన శివా, మరియు రాజమండ్రి, కొవ్వూరుకు చెందిన బాషా అలియాస్ బాబు అను వారిని పట్టుకొనడానికి టాస్క్‌ఫోర్సు పోలీసులను పంపడం జరిగింది. అదుపులోకి తీసుకున్న 13 మంది నిందితులను మరియు **ఈడియం పవర్ కల్గిన బాక్స్‌ను**, ***రెండు కార్లు, సెల్‌ఫోన్‌లు-15 మరియు రూ.30,050 నగదును కృష్ణలంక పోలీసు వారికి అప్పగించడం జరిగింది.***

---xx---